ప్రజాశక్తి

గురువారం 26 జనవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ల బొనంజా!

- మార్చి నెలలో 2 అంతర్జాతీయ సమావేశాలు
- విశాఖలో పరిశ్రమలన్నీ సదస్సుల వల్లే వచ్చాయా? ఇది ఎన్నికల హంగామా? అంటోన్న నగర యువత, ప్రజలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

సదస్సుల నిర్వహణలో టిడిపితో వైసిపి పోటీపడుతుందా? అనేలాగ 2023 మార్చి నెలలో రెండు అంతర్జాతీయ సదస్సులకు ఆగమేఘాల మీద ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. 2019 సంవత్సరంలో అధికారంలోకొచ్చిన వైసిపి ప్రభుత్వం ఇప్పటివరకూ వేచి చూసి సరైన ఇండస్ట్రియల్, ఐటి పాలసీని కూడా రాష్ట్రంలో తేకుండా 2023లో అంటే ఎన్నికలకు ఏడాది గడువున్న సమయంలో 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్'లంటూ సందడి చేస్తోంది. నగరానికి చెందిన ఎంవిపి కాలనీ, సీతమ్మధార, గాజువాక, అక్కయ్యపాలెంలో కొంతమంది యువత వద్ద ప్రజాశక్తి ఈ అంతర్జాతీయ సదస్సుల గురించి ప్రస్తావించగా.....'ఇప్పుడు నిర్వహించి పెట్టుబడులు, పరిశ్రమలను ఇంకా ఎప్పుడు తీసుకొస్తారు? ఎన్నికలు సమీపిస్తునాయి కదా? కోడ్ అమల్లోకి రాదా? విశాఖలో ఇప్పుడున్న ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర పరిశ్రమలన్నీ ఇలాంటి సదస్సులను నిర్వహించి తెచ్చారా? ఇదంతా ఎన్నికల కోసం ఆడుతున్న డ్రామా' అంటూ పెదవి విరిచారు.

పాత సీసాలో కొత్త సారా కాకూడదు...

అందరూ ఊహిస్తున్నట్లుగా ఈ సదస్సుల్లో ఆయా కంపెనీలు, దేశాలకు చెందిన ప్రతినిధుల మధ్యన జరిగే చర్చలు కొత్త పరిశ్రమల స్థాపనకు ఒక ఫోరంగా మారితే తప్ప ప్రయోజనం ఉండదన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. గతంలో టిడిపి హయాంలో రూ.18లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చేస్తాయంటూ పలు ఎంఒయులను చేసుకున్న చంద్రబాబు ప్రభుత్వం చతికిల పడింది. కనీసం రూ.లక్ష కోట్లు కూడా ఏపిలో పెట్టుబడులు రాలేదు. కాపులుప్పాడలో రూ.వేల కోట్లతో ఏర్పాటు చేస్తానని చెప్పిన అదానీ డేటా సెంటర్‌కు పునాదిరాయి తప్ప ఒక్క పనీ ప్రారంభం కాలేదు. భోగాపురం ఎయిర్‌పోర్టుకూ చంద్రబాబు హయాంలోనే ఎంఒయులు జరిగాయి. కానీ ఒక్కటంటే ఒక్కటీ ఆచరణ రూపం దాల్చలేదు. ఈ ప్రభుత్వమైనా వీటిని అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఆసియాలోనే అత్యంత వేగంగా విశాఖ అభివృద్ధి

ఆసియాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విశాఖకు గుర్తింపు ఉంది. తాజా అంతర్జాతీయ పరిస్థితుల్లో ఆసియా ఖండంలో 50కోట్ల మందికి పైగా అధిక ధరలు, పేదరికం, నిరుద్యోగంతో తిండిలేక మలమలలాడుతున్నారన్నది యుఎన్ఒ నివేదికలు వెల్లడిస్తున్నాయి. విశాఖను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సకల మిగతా 2లో..

ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఆంధ్రా యూనివర్శిటీలో మార్చి 3,4, తేదీలలో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు బుధవారం పరిశీలించారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో సదస్సు ప్రధాన వేదికను ఏర్పాటు చేయనున్నారు. బీచ్ రోడ్ లోని ఎంజిఎం పార్కులో అతిథులకు డిన్నర్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఆ ప్రాంతాన్ని కూడా వీరు పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులతో సమావేశమై, సదస్సు నిర్వహణకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. ఆ తర్వాత విశాఖ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో మంత్రి అమర్నాథ్, కరికాల వల్లవన్ సమావేశమై గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును ఏ విధంగా విజయవంతం చేయాలో వివరించారు. ఈ సందర్భంగా పలువురు పారిశ్రామికవేత్తల నుంచి వీరు సలహాలు, సూచనలు కూడా తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా గత రెండేళ్లుగా ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులు నిర్వహించలేకపోయామని తెలిపారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో ఉన్న వనరులు, మానవ వనరులను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు చూపించాలన్నది ప్రధానోద్దేశం అని చెప్పారు. ఈ సదస్సు వల్ల రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం అవుతుందన్నారు. విశాఖపట్నం-చెన్నై, మిగతా 2లో..

ఏర్పాట్లు పరిశీలించి చర్చిస్తున్న మంత్రి అమర్‌నాథ్



మొదటి పేజీ తరువాయి..

ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ల బొనంజా!

వనరులూ ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ప్రోత్సహకాలు, చొరవే కీలకంగా ఉంది. పైగా ఈ సదస్సులకు ముందుగా ఎఎస్ఆర్ నగర్‌లోని చెంచుల (ట్రైబల్స్)ను ఇక్కడ నుంచి తరలించాలని, పేదలెవరూ కనిపించకూడదంటూ అధికార యంత్రాంగం ఆజ్ఞలు జారీచేసింది. రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రమోట్ చేయాలనే లక్ష్యంతో ఎంఎస్ఎంఇలను ప్రోత్సహించడానికి మార్చి 3, 4 తేదీల్లో విశాఖ ఏయూ వేదికగా మారిందని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 50వేల ఎకరాల భూమిని ప్రభుత్వం సిద్ధం చేసినట్లు పోర్టుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తాజాగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విశాఖలో వెల్లడించారు.

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు జి -20 సదస్సు

జి-20 దేశాల సమావేశం విశాఖలో మార్చి 28, 29, 30 తేదీల్లో జరుగనుంది. ఈ సమావేశానికి 45 దేశాలకు చెందిన 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ సదస్సుల ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు జరుగనుందంటూ ప్రభుత్వం ప్రకటించింది. అసలు ఈ జి-20లో ఏం చర్చిస్తారు? ఎవరుంటారు? జి-20 అంటే గ్రూప్ ఆఫ్ కంట్రీస్ అని అర్థం. జి-20 కూటమి 1999 సెప్టెంబర్ 26న ఏర్పాటైంది. 2008 నుంచి జి -20 సమావేశాలు క్రమం తప్పకుండా ప్రతీ ఏటా జరుగుతున్నాయి. ఒక దేశం తరపున ఆ దేశాధినేత జి-20కి అధ్యక్షత వహిస్తారు. ఆ రకంగా జి-20 అధ్యక్షత అనేది రొటేషన్ ప్రకారం మారుతూ ఉంటుంది. 2021లో ఇటలీ, 2022లో ఇండోనేషియా దేశాధినేతలు జి-20కి అధ్యక్షులు. 2022 డిసెంబరు 1 నుంచి 2023 నవంబరు 30 వరకూ భారత ప్రధాన మంత్రి మోడీ దీనికి అధ్యక్షత వహిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం, ఆ పార్టీ మంత్రులు, నాయకులు అంతా ఇదేదో గొప్ప విషయం అన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఆనవాయితీగా వచ్చిన ఈ అధ్యక్ష పదవి ఏదో మోడీ గొప్పతనం వల్ల వచ్చిందని 'భారతదేశానికి విశ్వగురువుగా అందరూ పరిగణించడానికి ఇదో చిహ్నం అని కొట్టుకుంటున్నారు. జి-20లో అజెండా ఏమిటి? అన్నదానినిబట్టి... చర్చలు జరిగిన తీరును బట్టే రాష్ట్రానికి గాని, విశాఖకు గానీ ప్రయోజనం ఉంటుంది.

ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు ఏర్పాట్లు పరిశీలన

హైదరాబాద్-బెంగళూరు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు సుమారు 50 వేల ఎకరాల భూమిని సిద్ధం చేశామని చెప్పారు. మచిలీపట్నం పోర్టుకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, భావనపాడు మైనర్ పోర్టుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఇ బోర్డు చైర్మన్ రవీంద్రనాథ్, సిఐఐ చైర్మన్ ధీరజ్, మేరీటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు నష్టాలు వచ్చేలా కేంద్రం కుట్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : గత ఏడాది ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.3 వేల కోట్ల మేర లాభాలను ఆర్జించిన విశాఖ స్టీల్ ప్లాంట్‌కు అదే ఒరవడిలో లాభాలను సాధించడం కోసం కార్మికులు కష్టపడి పనిచేస్తుండగా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నష్టాలు వచ్చేలా అన్ని అవరోధాలూ కలిగిస్తుందని వైఎస్ఆర్‌టియు స్టీల్‌ప్లాంట్ యూనియన్ అధ్యక్షుడు వై.మస్తానప్ప ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 664వ రోజుకు చేరాయి. దీక్షల్లో వైఎస్ఆర్‌టియు నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిలో ప్రధానమైన బ్లాస్ట్ ఫర్నేష్ విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం మూసివేయడంతో ఉత్పత్తి ఘనంగా తగ్గిందన్నారు. బొగ్గు సరఫరాను నిలిపివేశారన్నారు. ఇప్పటికే స్టీల్‌ప్లాంట్ రూ.2 వేల కోట్లు నష్టాల్లో ఉందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి మరో రెండు మాసాలు మాత్రమే మిగిలి ఉందని, ఇంత స్వల్ప వ్యవధిలో నష్టాలను అధిగమించి, లాభాల్లోకి రావడం సాధ్యం కాకపోవచ్చన్నారు. దీనంతటికీ కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఆరోపించారు. ఈ దీక్షలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రి దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌గా మనోజ్ శర్మ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఈస్ట్ కోస్ట్ రైల్వేలో జనరల్ మేనేజర్‌గా 1985 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజినీరింగ్ అధికారి మనోజ్‌శర్మ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం ముంబైలో సెంట్రల్ రైల్వే (సిఆర్) చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (నిర్మాణం)గా పనిచేస్తున్నారు. రూర్కీ విశ్వవిద్యాలయం నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ, ఐఐటి ఢిల్లీ నుంచి టెక్నాలజీలో మాస్టర్స్ పూర్తి చేశారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలి

సిపిఐ సంఘీభావ దీక్షలో వక్తలు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : ప్రాణత్యాగల ఫలితంగా ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమను నేడు ప్రైవేటుపరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదో ప్రజానీకానికి సమాధానం చెప్పాలని, స్వలాభం మాని రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని పలువురు రాజకీయ నేతలు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు కార్మికులు చేస్తున్న ఆందోళనకు రెండేళ్లు సమీపిస్తున్న నేపథ్యంలో సిపిఐ ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్త సంఘీభావ దీక్షలో భాగంగా బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి టిడిపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ (ఎంఎల్), సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ), స్టీల్ గుర్తింపు యూనియన్ల నేతలు సంఘీభావం ప్రకటించారు.

ఈ దీక్షా శిబిరాన్ని నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య బాలమోహన్ దాస్, ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి ఆచార్య కెఎస్.చలం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా విశాఖ ఉక్కును కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉద్యమంలో పాల్గొంటూ కేంద్రం చేస్తున్న నిర్ణయాన్ని వ్యతిరేకించకపోవడం చూస్తే ఈ రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలపై ఏ మేరకు శ్రద్ధ వహిస్తున్నాయో అర్థమౌతోందన్నారు. ప్రశ్నించి పోరాటం చేయకపోతే ప్లాంట్ మనుగడ సాధ్యం కాదని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో విశాఖ ఉక్కు ప్రధాన భూమిక పోషిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ప్లాంట్ పరిరక్షణకు స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కేంద్రంతో సన్నిహిత సంబంధాలు నెరుపుతున్న జనసేన అధినేత స్టీల్‌ప్లాంట్‌పై ప్రధానిని ఎందుకు అడగడం లేదని నిలదీశారు.

సంఘీభావదీక్షనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం నాయకులు మణి

ఉక్కు కార్మికులు తలపెట్టిన ప్రజా గర్జనలో ప్రజానీకం స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షలో మాట్లాడిన వారిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా నాయకులు పి. మణి, సిపిఐ ఎంఎల్ (ఎన్‌డి) నాయకుడు వై.కొండయ్య, సిపిఐ (ఎంఎల్) నాయకుడు ఆడారి అప్పారావు, కాంగ్రెస్ విశాఖ జిల్లా అధ్యక్షులు గొంప గోవిందరాజు, ఉక్కు ఎఐటియుసి గుర్తింపు యూనియన్ నాయకులు డి.ఆదినారాయణ తదితరులు ఉన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అధ్యక్షతన జరిగిన సంఘీభావ దీక్షలో జిల్లా కార్యవర్గ సభ్యులు బిసిహెచ్.మసేన్, ఎ.విమల, ఎస్‌కె.రెహ్మాన్, కె.సత్యనారాయణ, కె.సత్యాంజనేయ, జి.రాంబాబు, ఆర్.శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్, సిఎన్.క్షేత్రపాల్ పాల్గొన్నారు.

28న విశాఖకు జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 28వ తేదీన విశాఖలో పర్యటించనున్నారు. ఈ పర్యటన వివరాలను సిఎంఒ ఆఫీస్ బుధవారం ఖరారు చేసింది. ఈ పర్యటనలో భాగంగా జగన్మోహన్‌రెడ్డి 28వ తేదీ ఉదయం 9:15 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి ప్రత్యేక విమానంలో బయలుదేరి 10:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా చినముసిడివాడలోని విశాఖ శారదా పీఠం చేరుకొని పీఠం వార్షిక మహోత్సవంలో పాల్గొంటారు. అక్కడి నుంచి 12:50 గంటలకు బయలుదేరి అక్కయ్యపాలెం సాగరమాల కన్వెన్షన్‌కు చేరుకొని అనకాపల్లి ఎంపీ తనయుడి దంపతులను ఆశీర్వదిస్తారు. 1:30 గంటలకు రుషికొండ ఐటి పార్క్ వద్ద విశాఖపట్నం ఎంపీ ఎంవివి.సత్యనారాయణ ఇంటికి చేరుకుని ఆయన తనయుడి దంపతులను ఆశీర్వదిస్తారు. 1:55 గంటలకు ఐపిఎస్ అధికారి వి.విద్యాసాగర్‌నాయుడు దంపతులను ఆయన గృహంలో ఆశీర్వదించనున్నారు. 2:40 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి తాడేపల్లి చేరుకుంటారు.

గ్రూప్ -2 కోచింగ్ గొప్ప అవకాశం : మేయర్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : అల్లూరి విజ్ఞాన కేంద్రం, అల్లూరి స్టడీ సర్కిల్ ఆధ్వర్యాన కోచింగ్ ప్రారంభించి గ్రూప్- 2 పరీక్షకు సన్నద్ధమవుతున్న యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో శిక్షణ పోస్టర్‌ను నిర్వాహకులు కె.అభిమన్యుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్య వ్యాపారం అవుతున్న రోజుల్లో అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కోచింగ్ ప్రారంభించిన అల్లూరి స్టడీ సర్కిల్ సేవాదృక్పథాన్ని కొనియాడారు. విశాఖ యువత ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణలో చేరేందుకు ఆసక్తి గల యువత డాబాగార్డెన్స్‌లోని అల్లూరి స్టడీ సర్కిల్‌ను, 8008412798 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక సభ్యులు అభిషేక్, హర్షకుమార్ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P. 01/2023

Between :
Dadirav Sivasainarendra,
S/o. Dadirav Sekhar,
R/at. D.No. 12-162/1,
Lakshmi Nagar, Near Kalika Matha Temple, Gopalapatnam (Rural) Visakhapatnam-530027.
…Petitioner

And:
Kusuma Ravi Kumar & 2 others
…Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P.No.01/2023 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court, at Visakhapatnam to declare him as an insolvent and the matter stands posted to **28-02-2023** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **28-02-2023** either in person or through an Advocate at **10:30 A.M.**

(By the Order of the Hon'ble II Addl. Senior Civil Judge Court, At Visakhapatnam)
S. BALAKRISHNA,
Advocate
52-14-69/1,
Old Resapuvanipalem,
Visakhapatnam-13,
Cell: 9849098902.

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE AT: ANAKAPALLI
O.S. 16/2022

Between:
Sri R. Venkata Surya Prasad
…Plaintiff

And:
Sri Sabbavarapu Ganga Raju & 6 others
...Defendants

SUMMONS

To,
D-1: Sri Sabbavarapu Ganga Raju,
S/o. Sri S. Appadu, Hindu,
aged 50 years,
C/o. Diwakar Rice Traders,
Sujatha Nagar, Pendurthi,
Visakhapatnam.
D-2: Smt. Kantipudi Nalini Rama,
W/o. Sri K. Rama Krishna, Hindu,
aged 58 years, R/at Plot No.401,
D.No.4-65-4, Dwarapumadav Garden,
Lawson's Bay Colony, Visakhapatnam.

Whereas the above named plaintiff has instituted the above suit against you for specific performance of an agreement of sale dated 15-09-2005 coupled with subsequent Registered Agreement to sell with GPA dated 18-03-2014 vide Doc. No. 811/2014 executed by you in respect of the property viz, land of an extent of Ac.2.50 cents or in S.No.249 of Amruthapuram Village of Sabbavaram Mandal, Visakhapatnam District to sell the same to the above named plaintiff. The said suit stands posted to **01-02-2023** in the above named Court. You are hereby summoned to appear in the above named Court in person or by a Pleader on **01-02-2023** at **10:30 A.M** to answer the same failing which the suit will be decided in your absence and disposed of exparte.

(By Order of the Hon'ble Court)
V. CHANDRA SEKHAR, Advocate
Visakhapatnam, **Cell: 9848313236.**

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE AT: ANAKAPALLI
I.A. 412/2022 in O.S. 16/2022

Between:
Sri R. Venkata Surya Prasad
…Petitioner/Plaintiff

And:
Sri Sabbavarapu Ganga Raju & 6 others ...Respondents/Defendants

NOTICE

To,
R-1: Sri Sabbavarapu Ganga Raju,
S/o. Sri S. Appadu, Hindu,
aged 50 years,
C/o. Diwakar Rice Traders,
Sujatha Nagar,
Pendurthi, Visakhapatnam.
R-2: Smt. Kantipudi Nalini Rama,
W/o. Sri K. Rama Krishna,
Hindu, aged 58 years,
R/at Plot No.401, D.No.4-65-4,
Dwarapumadav Garden,
Lawson's Bay Colony, Visakhapatnam.

Whereas the above named petitioner/plaintiff has instituted the above I.A. to restrain you from alienating the property viz, land of an extent of Ac.2.50 cents or in S.No.249 of Amruthapuram Village of Sabbavaram Mandal, Visakhapatnam District till the disposal of the above suit. The said I.A. stands posted to **01-02-2023** in the above named Court.

You are hereby called upon to appear in the above named Court in person or by a Pleader on **01-02-2023** at **10:30 A.M** to answer the same failing which the matter will be decided in your absence and disposed of exparte.

(By Order of the Hon'ble Court)
V. CHANDRA SEKHAR
Advocate
Visakhapatnam,
Cell: 9848313236.

IN THE HONOURABLE COURT OF JUNIOR CIVIL JUDGE KOTABOMMALI
O.S. 87/2021

Between:
Nimmada Thavitamma ...Plaintiff.
And:
Penta Ganesh ...Defendant.

To.
Penta Ganesh, S/o Latchanna,C/o Bogi Tellamma, Door No. 71-31-536, Trinadh apuram Village, Malkapuram Dari, Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam District.

పై నెంబర్ దావా **O.S 87/2021** వాది మీపై పంపకము దావా హైకోర్టులో దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తము **13-2-2023 తేదీన** వాయిదా అయివున్నది. కావున కోటినందు మీరు **13-02-2023 తేదీన ఉదయం 10.30 గంటలకు** స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా హాజరై మీ వాదన దాఖలు చేసుకోని ఎడల మీపరోక్షమున తీర్మానం జరు గునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది. పై ప్రకటన శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం జారీ చేయడమైనది.

పైడి అనంతరావు
వాది తరపు న్యాయవాది,శ్రీకాకుళం
ఫోన్ 9440314248

IN THE HONOURABLE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE AT ANAKAPALLI
M.O.P. 122 /2022

Between :
Chaku Vijay Kumar
…Petitioners

And:
Veerla Vara Prasad & 2 others
…Respondents

NOTICE

To
R-2: Kasireddy Rama Laxmi,
W/o. Gowri Naidu, Hindu,
age not known but major,
R/o. D.No. 7-384/8, Sri Venkata Sai Nagar, Porlupalem Village, Vepagunta, Pendurthy Mandal, Visakhapatnam District-530047.
(The Owner of the motor cycle bearing AP31 ZE 3014)

Please take notice that the above named petitioner have instituted the above petition against you for compen sation with interest and costs. You are hereby summoned to appear before the court in person or through advocate duly instructed and able to answer all material questions relating to the above petition on **30-01-2023 at 10-30 A.M.** in default of your appearance on that day, the matter will be heard and decided in your absence.

(By the Order of the Honourable Court of the X Additional District Judge at Anakapalli)
BETINE SRINIVAS,
D.S.R.RAJESWARI
GORLI RAJESH
Advocates Anakapalli.
Cell: 9949475672

IN THE HONOURABLE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE AT ANAKAPALLI
M.O.P. 319 /2022

Between :
Kotyada Kondababu
…Petitioners

And:
Rekha Appalaraju & 2 others
…Respondents

NOTICE

To
R-2: Mallaparagada Suresh Kumar
S/o. Narayana Rao, Hindu,
aged not known but major,
D.No. 45-1-1/6, Muslim Thatichetlapalem, Akkayyapalem, Visakhapatnam.
(The Owner of the Lorry Bearing No. AP 31 TB 3330)

Please take notice that the above named petitioner have instituted the above petition against you for compen sation with interest and costs. You are hereby summoned to appear before the court in person or through advocate duly instructed and able to answer all material questions relating to the above petition on **07-03-2023 at 10-30 A.M.** in default of your appearance on that day, the matter will be heard and decided in your absence.

(By the Order of the Honourable Court of the X Additional District Judge at Anakapalli)
BETINE SRINIVAS,
D.S.R.RAJESWARI
GORLI RAJESH
Advocates Anakapalli.
Cell: 9949475672

మితిమీరిన యాంటీ బయాటిక్స్‌తో ఆరోగ్యానికి ముప్పు

గీతంలో డబ్ల్యుహెచ్‌ఒ మాజీ అధికారి డాక్టర్ కేథరిన్

ప్రజాశక్తి-మధురవాడ : వివిధ రోగాలకు చికిత్స తీసుకునే సమయంలో మితిమీరిన యాంటీ బయాటిక్ ఔషధాలను వాడటం ఆరోగ్యానికి ముప్పు తప్పదని, ముఖ్యంగా రోగనిరోధక శక్తిని ఇవి హరిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా దేశాల ప్రాంతీయ విభాగం మాజీ సలహాదారు, యుకెలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ డాక్టర్ కేథరీన్ అన్నె హెరీలోవే అన్నారు. బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ నిర్వహించిన కార్యక్రమం మాట్లాడుతూ, అవసరానికి మించి యాంటీ బయాటిక్‌లను వాడటం వల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎంఆర్) సమస్య పెరుగుతుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2050 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 10 మిలియన్ల జనాభా ఎఎంఆర్ కారణంగా మరణిస్తారన్నారు. రక్షిత మంచినీరు లేకపోవడం, అపరిశుభ్ర పరిసరాలలో జీవనం, చేతి శుభ్రత పాటించక పోవడం, ఎఎంఆర్ సమస్యకు దారి తీస్తుందని, దీనిపై ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన బాధ్యత క్లినికల్ ఫార్మసిస్టులపై ఉందన్నారు. దీన్ని బోధన అంశాలను పాఠ్యప్రణాళికలో భాగం చేయాలని సూచించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రొ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బి. గీతాంజలి అధ్యక్షత వహించిన సదస్సులో స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ పి. రామా రావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రాజా పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టి

మాట్లాడుతున్న ఈఓపిఆర్‌డి

ప్రజాశక్తి-నక్కపల్లి:ఇంటి పన్నుల వసూళ్లపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఈఓపి ఆర్‌డి వెంకటనారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారిగా ఇంటి పన్నుల వసూళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు.

ఎయును సందర్శించిన చినజీయర్ స్వామి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి బుధవారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల హాస్టల్స్ మధ్య నూతనంగా అభివృద్ధి చేసిన 16 ఎకరాల క్రీడా మైదానాన్ని చినజీయర్ స్వామి ప్రారంభించారు. మైదాన ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న స్థూపానికి భూమిపూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ విజ్ఞాన, వికాసానికి మూలకేంద్రంగా ఏయూ నిలవాలన్నారు. ఈ మైదానానికి తేజస్సును ఇచ్చే స్థానంగా ఊర్జా అనే పేరును పెట్టినట్లు ప్రకటించారు. అనంతరం విద్యార్థులతో కలసి 108 ఔషధ మొక్కలను నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

అక్కినేనిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు

వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : అక్కినేని తొక్కినేని అంటూ సినీ హీరో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు మర్యాదగా వెనక్కి తీసుకోకుంటే ఆయన ఇంటి వద్ద ధర్నా చేస్తామని ఉత్తరాంధ్ర అక్కినేని అభిమానుల సంఘం అధ్యక్షుడు కె.రాము తెలిపారు. బుధవారం సాయంత్రం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అక్కినేని అంటే ఆషా మాషీ కాదన్నారు. ప్రజలు సినీ నటుల్ని అనుసరిస్తుంటారని బాలకృష్ణ గుర్తించాలన్నారు. సమావేశంలో రమణారెడ్డి, దాసు తదితరులు పాల్గొన్నారు.

పత్రాలిచ్చారు.. ప్లాట్లు ఏవీ..?

ల్యాండ్ పూలింగ్ బాధితుల ఆవేదన

ల్యాండ్ పూలింగ్ ఓనర్ షిప్ సర్టిఫికెట్లు చూపుతున్న బాధిత రైతులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ల్యాండ్ పూలింగ్ నిర్వాసితులకు యజమాని హక్కు పత్రాలిచ్చి మూడేళ్ల దాటినా నేటికీ ప్లాట్లు ఇవ్వలేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు. బుధవారం భీమిలిలో విలేకర్ల సమావేశంలో హక్కుపత్రాలు చూపించి, ప్రభుత్వం తమకు న్యాయం చేయలేదని వాపోయారు. ఈ సందర్భంగా ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులు కె.రామచిట్టి, జి.కల్యాణి, మాజీ సైనికోద్యోగి జివిఎస్.రెడ్డి మాట్లాడుతూ, ఏళ్ల తరబడి తమ ఆధీనంలో ఉన్న భూములను 2019లో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుని, నిర్వాసితులకు హక్కు పత్రాలు ఇచ్చిందని, అయితే నేటికీ నిబంధనల మేరకు ప్లాట్లు కేటాయించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. జివిఎంసి నాలుగోవార్డు జెవి అగ్రహారం, కాపులుప్పాడ, నిడిగట్టు, కొత్తవలస, మండలంలోని అన్నవరం, దాకమర్రి గ్రామాల్లో దాదాపు 250 మంది రైతుల నుంచి సుమారు 320 ఎకరాలను ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుందన్నారు. దీనికి సంబంధించి నిబంధనల మేరకు డి ఫారం పట్టాదారునికి ఎకరాకు 900 చదరపు గజాలు, ఆక్రమణదారునికి 450 చదరపు గజాలు, తాత్కాలిక ఆక్రమణదారునికి 250 చదరపు గజాలు చొప్పున స్థలాలిచ్చేందుకు భూసేకరణ సమయంలో అధికారులు హామీనిచ్చారు దీనికి అనుగుణంగా 2020 మార్చిలో తమకు ల్యాండ్‌పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. అయితే వీటికి సంబంధించిన అప్పట్లో వుడా, ప్రస్తుతం విఎంఆర్‌డిఎ ద్వారా లే అవుట్లు వేసి, మౌలిక సదుపాయాలతో కూడిన ప్లాట్లు ఇస్తామని నాడు ఆర్‌డిఒ, తహశీల్దార్, ఇతర అధికారులు హామీనిచ్చారా నేటికీ అమలు చేయలేదని, దీనిపై బాధితులు అడిగితే నేడు,రేపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

గడపగడపకూ సంక్షేమమే లక్ష్యం

పిఎం పాలెంలో సమస్యలు తెలుసుకుంటున్న ముత్తంశెట్టి

ప్రజాశక్తి- సీతమ్మధార : అర్హులైన ప్రతిఒక్కరికీ నిష్పక్షపాతంగా వారి ఇంటివద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర ఛైర్మన్ కెకె.రాజు అన్నారు. బుధవారం 50వ వార్డు వుడాకాలనీ సచివాలయం-2 పరిధిలోనిమాధవదార, తెన్నేటి నగర్ ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించారు. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీయడంతోపాటు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భావితరాలు చెప్పుకునేలా అభివృద్ధి

గాజువాక: భావితరాలు చెప్పుకునేలా సిఎం జగన్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు.బుధవారం 65వ వార్డు బాపూజీ కాలనీలో వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి తిప్పల దేవన్ రెడ్డి, వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడుతో కలిసి గడపగడపకూ ప్రభుత్వంలో భాగంగా పర్యటించి, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు .కార్యక్రమంలో లోకనాథం, జుత్తు లక్ష్మీ, సచివాలయ కన్వీనర్లు ఎల్‌వి రమణ, పెంట్ర రాజు, సలపల స్వాతి, మద్దాల అప్పారావు, ఇరోతి గణేష్, మంగు నాయుడు, దేముడు, సుందరరావు, రాంబాబు, నారాయణ మూర్తి, మంత్రి మంజుల, పుష్ప, అడిగర్ల రమణ, అర్జున్, సతీష్ పాల్గొన్నారు.

విపక్ష విమర్శలను ప్రజలు నమ్మరు

పిఎం పాలెం : రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఐదోవార్డు మారికవలసలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీరహితంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దేనన్నారు. ఇప్పటికే 95శాతం హామీలను అమలు చేశామన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, తాగునీటి సరఫరావిభాగం ఎఇ శ్రీహరి, 5వ వార్డు మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, పోతిన సురేష్, గుంటుబోయిన సంజీవ్, నగర కార్పొరేషన్ డైరెక్టర్ కురిటి లోహిత్, రాయిన సాయి, జెవిఎస్ రెడ్డి పాల్గొన్నారు.

లీడ్ భాగస్వామ్యంతో

ఓలే సంస్థ స్కాలర్‌షిప్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భారతదేశపు అగ్రగామి స్కూల్ ఎడ్‌టెక్ ప్లేయర్ భాగస్వామ్యంతో 3000కు పైగా పాఠశాలలను 12 లక్షల మంది విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడానికి ఓలే సంస్థ స్కాలర్‌షిప్‌లను ప్రకటించింది. ఓలే ఇండియా భారతదేశంలో 246 మంది యువతులకు , ఆంధ్రప్రదేశ్‌లో 138 మంది బాలికలకు స్టెమ్ రంగాలలో కెరీర్ అభివృద్ధికి స్కాలర్‌షిప్‌ను అందించనుంది. ఈ స్కాలర్‌షిప్‌కు నగరం నుంచి తేజశ్రీ యువ స్కాలర్ గా ఎంపికైంది. ఈ స్కాలర్‌షిప్‌లు సైన్స్ ప్రయోగాలు, ప్రాజెక్ట్ వర్క్ కోసం అందించబడతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

ఓటర్లలో చైతన్యం : లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఓటర్లలో చైతన్యం వస్తోందని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్స్ ఫోరమ్ ఫర్ బెటర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో అధ్యక్షులు నూకల సూర్యప్రకాష్ ఆధ్వర్యాన ఎంవిపి కాలనీలోని ఎఎస్ రాజా కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన "ఓటర్ల చైతన్య సభలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాలు చాలా కలుషితమైపోయాన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికలను గౌరవిస్తే, సమాజం చాలా వేగంగా మారుతుందన్నారు. ఎన్నికలు, రాజకీయాలు మనకు సంబంధించిన విషయం కాదని చాలా మంది అనుకుంటారని, కాని మన నిత్య జీవితంలో రాజకీయం ఇమిడి ఉందని, రోజువారి కష్టాలకు, ధరల పెరుగుదలకు, నిరుద్యోగ సమస్యకు, ప్రజల మధ్య ప్రాంతాల మధ్య చెలరేగే చిచ్చుకు కారణం అసమర్థత రాజకీయ నాయకులే మూల కారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ కన్వీనర్ ప్రియాంక దండి, సమయం హేమంత్ కుమార్, కోన మంగయ్య నాయుడు, ఆదిబట్ల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

64 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-కంచరపాలెం : జిల్లా ఉపాధి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 64మందికి ఉద్యోగాలు వచ్చాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి సిహెచ్ సుబ్బిరెడ్డి తెలిపారు. ఇంటర్వ్యూలకు 289 అభ్యర్థులు హాజరు వరుణ్ మోటార్స్ సంస్థ 8, లక్ష్మీ కియా 5, లక్ష్మీ హుండాయి 5, సినర్జిస్ 7, మ్యాంగో 6, బి న్యూ మొబైల్స్ 8, మార్క్స్ ఫ్యాషన్ 8, యురేకా ఫోర్బ్స్ 4, హెటిరో(డ్రగ్స్ 13 మంది ఉద్యోగాలు పొందారన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు సిబ్బందితో పాటు ఇంటర్వ్యూలకు హాజరైన వారంతా జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు

వైభవంగా ముత్యాలమ్మ పరస

ప్రజాశక్తి- సీతమ్మధార : 24వ వార్డు నక్కవానిపాలెం శివాలయం ఎదురుగా ముత్యాలమ్మ తల్లి పరస వైభవంగా నిర్వహించారు. కెవిఆర్ ఎస్టేట్ ఛైర్మన్, మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి గ్రామ కమిటీ సమక్షంలో కాయల సూరారెడ్డి కుటుంబసభ్యుల పేరిట పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో 24వ వార్డు ప్రెసిడెంట్ గుడ్ల రమణి రెడ్డి, ప్రెసిడెంట్ డివిఎస్. ప్రసాద్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ కె.వేణు, కోశాధికారి రాజా పాల్గొన్నారు.

419 రోజుకు మత్స్యకారుల ఆందోళన

ఆందోళన చేస్తున్న అప్పలరాజు మత్స్యకారులు

ప్రజాశక్తి- నక్కపల్లి: హెటిరో రెండవ పైప్ లైన్‌కు అనుమతులు రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. హెటిరో పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత మహా ధర్నా బుధవారం నాటికి 419 రోజుకు చేరింది. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు జాతీయ హరిత ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించారని, కోర్టులో కేసు ఉండగా పైపులైన్ ఏర్పాటుకు ఈ నెల 11న కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నుండి అనుమతులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో మత్స్యకార జేఏసీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి వాసుపల్లి నూకరాజు, మత్స్యకారులు గోసల సోమేశ్వరరావు, బొందిల గుర్రన్న, పిక్కి రమణ, మైలపల్లి జాన్, మైలపల్లి శివాజీ పాల్గొన్నారు.

రూ.లక్షలు దోచుకుంటున్న

షాడో మేయర్లు

-జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : జివిఎంసిలో నలుగురు షాడో మేయర్లు ఉన్నారని, వీరు రకరకాలుగా దోపిడీకి పాల్పడుతూ రూ.లక్షలు ఆర్జిస్తున్నారని జనసేన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రూ. 9 కోట్లు విలువైన పనులను కాంట్రాక్టర్లు చేస్తుండగా, వారిని షాడో మేయర్లు బెదిరించి దోచుకుంటున్నారని ఆరోపించారు. జివిఎంసి కమిషనర్ క్వార్టర్ భవనాన్ని నిర్మిస్తున్న కాంట్రాక్టర్ నుంచి, పూర్ణా మార్కెట్ షాపుల కేటాయింపులో వ్యాపారుల నుంచి అక్రమంగా రూ.లక్షలు దోచుకున్నారని విమర్శించారు.

ఇటువంటి షాడో మేయర్లు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని తెలిపారు. 22వ వార్డులో సుమారు రూ.మూడు కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులు చేసినట్లుగా షాడో మేయర్లు చెప్పడం పూర్తిగా అబద్ధం అన్నారు. రూ. 30 లక్షలకు మించి పనులు జరిగినట్లు నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని, కార్పొరేటర్ పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరిస్తే ఒప్పుకోం!

ఎంఎంహెచ్ఓ వైఖరిపై నిరసన

జెడ్‌సికి వినతిపత్రం ఇస్తున్న వీధి వ్యాపారులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటోజోన్ ఎఎంహెచ్ఓ శంకరరావు అనుసరిస్తున్న నిరంకుశ విధానాలతో బీచ్‌రోడ్డులో వ్యాపారాలు చేసుకుంటున్న చిరు, వీధి వ్యాపారులు నానా ఇబ్బందులకు గురౌతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆరోపించారు. బుధవారం జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద ఎఎంహెచ్ఓ వైఖరికి నిరసనగా వీధి వ్యాపారులు ఆందోళన చేపట్టారు. నిబంధనల పేరిట చిరువ్యాపారులకు భారీగా జరిమానాలు విధించడంతోపాటు మహిళల పట్ల ఎఎంహెచ్ఓ అసభ్యకరంగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఎఎంహెచ్ఓ తీరుమారకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకు వినతిపత్రం అందజేశారు.

ముఖ్యమంత్రి వస్తే మొక్కలు తొలగిస్తారా!

మొక్కలు తొలగించిన ఖాళీ డివైడర్‌ను చూపుతున్న మహిళలు

ప్రజాశక్తి-పెందుర్తి : ముఖ్యమంత్రి వస్తున్నారని 97వ వార్డు చినముషిడివాడలో మొక్కలు తొలగించి, పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని జనసేన వీర మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీర మహిళ పార్వతి మాట్లాడుతూ సీఎం వస్తున్నారని చుట్టుపక్కల దుకాణాలు కూడా మూడు రోజుల వరకు తెరవద్దని షాపు యాజమాన్లకు అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శారదపీఠం వారోత్సవాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు గురిచేయడం సరికాదని, దీనిపై సిఎంజగన్‌తోపాటు నేతలు, అధికారులు ఎలాగూ పట్టించుకోని పరిస్థితి ఉన్నందున, స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అయినా దీనిపై స్పందించి, పేదలు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో జనసైనికులు సోమశేఖర్ నాయుడు, మధు, లక్కీ, గోవింద్ , పాల్గొన్నారు

ఉచిత కేన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

మహిళలను పరీక్షిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - ఆరిలోవ : థాన్ ఫౌండేషన్, సేవా స్ఫూర్తి అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన మహాత్మాగాంధీ కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో బుధవారం రవీంద్రనగర్, సేవా స్ఫూర్తి భవన్‌లో నిర్వహించిన ఉచిత కేన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆరిలోవ పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన 175 మంది మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులతో పాటు రొమ్ము, గర్భాశయం, ఇతర కేన్సర్ నిర్ధారణకు ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. థాన్ ఫౌండేషన్ సమాఖ్య కోఆర్డినేటర్ వసంత, హెల్త్ కోఆర్డినేటర్ కె.మురళీకృష్ణ, హెల్త్ అసోసియేట్ ఆయేషా, గాంధీ ఆసుపత్రి మేనేజర్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ బంతిన, సేవా స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజుపాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష రాజకీయపార్టీల నేతలు

ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అఖిలపక్ష నేతల సంఘీభావం

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరిస్తే ఒప్పుకోబోమని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలు పిలుపునిచ్చారు. బుధవారం గాజువాకలో నిర్వహించిన అఖిలపక్ష నేతల రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ, విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్మాణం తర్వాతనే గాజువాక అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గాజువాక తలసరి ఆదాయాన్ని పెంచిన స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ నెల 30న కార్మిక గర్జన కంటే ముందుగా, 27న పాత గాజువాక నుండి కొత్త గాజువాక వరకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించి, జన సమీకరణ చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణతో జరిగే నష్టంపై వార్డుల్లో ప్రజలను చైతన్యపరిచాలని నిర్ణయించారు కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిబాబు, వైసిపి గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, జనసేన నేత తిప్పల రమణారెడ్డి, టిడిపి నేత ప్రసాదుల శ్రీనివాస్, సిపిఐ నేత కసిరెడ్డి సత్యనారాయణ, పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, సిఐటియు నేత ప్రసాద్, హెచ్ఎంఎస్ నేత గణపతి రెడ్డి, టిఎన్‌టియుసి నేత బొడ్డు పైడిరాజు పాల్గొన్నారు.

ఉక్కు ప్రజాగర్జనకు సంఘీభావంగా

గంగవరం మహిళల 12గంటల దీక్ష

దీక్షల్లో పాల్గొన్న గంగవరం ప్రాంత మహిళలు

ప్రజాశక్తి- గాజువాక : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 30న ఉక్కునగరం కృష్ణ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఉక్కు ప్రజాగర్జన ఆందోళనకు సంఘీభావంగా గంగవరం శారద మత్స్యకార మహిళా కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో 12గంటల నిరాహారదీక్ష చేపట్టారు. బుధవారం ఉదయం ఏడుగంటలకు మహిళల దీక్షను సిఐటియు గౌరవాధ్యక్షుడు జె.అయోధ్యరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గంగవరం ప్రాంతం నాలుగు గ్రామాలకు చెందిన వందమంది మహిళలు దీక్ష చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. దీక్షశిబిరాన్ని సందర్శించిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ, 32మంది ప్రాణత్యాగంతో సాకారమైన స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తే మరో ఉద్యమం తప్పదన్నారు. పెందుర్తి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ, ఉక్కు నిర్వాసితులు 50శాతం మందికి నేటికీ న్యాయం చేయలేదని, ఈ పరిస్థితుల్లో కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు. కారి గోపి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, ఐఎన్‌టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రిరాజశేఖర్, స్టీల్ ప్లాంట్ గుర్తింపు సంఘం యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎన్ఎస్.రావు, ఆదినారాయణ, 64 వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి, సిఐటియు నేత ఎస్.రామారావు తదితరులు మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. చైతన్యవంతులైన గంగవరం మహిళలు స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమం మరింత తీవ్రతరమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు కొవ్వుర అవతారం, పల్లెటి పోలయ్య, కారు నూకరాజు, మోస గురుమూర్తి, సిహెచ్ ముసలయ్య, కారి పెంటయ్య, కంబాల రాజు, ఉమ్మడి అప్పారావు, కంబాల దేవి, గరికిన చిట్టమ్మ, బంధు రమాదేవి, ఎం సత్యవతి పాల్గొన్నారు

బకాయిచెల్లింపులో నిర్లక్ష్యంపై స్పందించండి

మాజీ జెడి లక్ష్మినారాయణకు వినతిపత్రం ఇస్తున్న హేమంత్

ప్రజాశక్తి- సిరిపురం : ప్రజాసేవలో నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు, ఇతర యూనిఫామ్ పోస్టుల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వపరంగా రావాల్సిన టిఎ, ఇతర బకాయి చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎపి నిరుద్యోగ జెఎసి అధ్యక్షుడు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సమయం హేమంత్‌కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం సిబిఐ మాజీ జెడి వివి.లక్ష్మినారాయణను కలిసి వినతిపత్రం అందించారు. వీరికి నెలసరి చెల్లించాల్సిన టిఎను 2021 నుంచి ఇవ్వడం లేదని, అడిషనల్ సరెండర్, రెగ్యులర్ సరెండర్ లీవ్‌లకు సంబంధించి చెల్లింపులు కూడా ఇవ్వడం లేదన్నారు.

పిల్లల భవిష్యత్, కుటుంబపోషణ కోసం రేయింబవళు విధులు నిర్వర్తిస్తున్న వీరి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిపై ప్రశ్నించాలని కోరారు. ముఖ్యంగా కుటుంబాలకు దూరంగా నెలల తరబడి విధి నిర్వహణలో భాగంగా దూరంగా ఉంటున్న ఎపిఎస్‌పి బెటాలియన్ ఉద్యోగుల విషయంలోనూ ఇలాంటి నిర్లిప్తత సరికాదని విన్నవించారు. దీనిపై మాజీ జెడి లక్ష్మినారాయణ స్పందిస్తూ, దీనిపై ఈరోజే ట్విట్టర్ ద్వారా ముఖ్యమంత్రి, మంత్రి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు భరోసానిచ్చారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా కాపునాడు ఉపాధ్యక్షులు కసరం హరీష్, బుద్ధాల కృష్ణమోహన్, జగన్ మురారి, గిరీష్ పాల్గొన్నారు.

డైరీల ఆవిష్కరణ

డైరీలను ఆవిష్కరిస్తున్న డిఇఓ చంద్రకళ

ప్రజాశక్తి- విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఎపిపిఎస్ఎ) నూతన సంవత్సర డైరీలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఓ కె.చంద్రకళ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ గౌరీశంకర్, ఎపిపిఎస్ఎ విశాఖ జిల్లా అధ్యక్షుడు జె.సోమశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డివి.శ్రీనివాస్, కోశాధికారి, ముఖ్య సలహాదారు సిహెచ్.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, పి.గోవింద్ పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు డ్వాక్రా రుణాలు

రుణాలు అందజేస్తున్న ఎంపిడిఓ లవరాజు

ప్రజాశక్తి - అనందపురం : స్వయం సహాయక సంఘాల సభ్యులైన జగనన్న లబ్ధిదారులకు రూ.50వేలు రుణాలిస్తున్నట్లు ఎంపిడిఓ లవరాజు తెలిపారు. బుధవారం ఆనందపురం సచివాలయం శొంఠ్యాం సచివాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, లబ్ధిదారులు ఉగాదిలోపు జగనన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చేసాయంతోపాటు డ్వాక్రా రుణాన్ని ఆయా లబ్ధిదారులకు ఇస్తానానరు. రుణాలు కావాల్సిన వారు సంబంధిత హౌసింగ్ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆనందపురంలో ఎనిమిది మంది, శొంఠ్యాంలో ముగ్గురికి గృహరుణాలు అందజేశారు. ఆనందపురం సర్పంచ్ చందకలక్ష్మి, మాజీ సర్పంచ్ లంక రాంబాబు, మాజీ ఎంపిటిసి కోరాడ వెంకటరమణారావు, ఎంపిటిసిలు, వెలుగు ఎపిఎం, క్లస్టరు చైర్ పర్సన్ పాల్గొన్నారు.

జయహో జనగణమన

జనగణమన గీతాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా బుధవారం విద్యార్థులు సామూహికంగా వేయి గొంతులు ఒక్కటై జయహెూ..జనగణమన అంటూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ముఖ్య అతిథిగా జెడ్‌సి బొడ్డేపల్లి రాము మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, సమైక్యతకు విశ్వకవి రవీంధ్రనాథ్ ఠాగూర్ జనగణమన గీతం ప్రతీక అన్నారు. జనగణమనను జాతీయ గీతంగా భారత రాజ్యాంగసభ ఆమోదించి 73 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ పి ఉమారాణి, స్థానికులు ఎం.షణ్ముఖరావు, ఫ్యాబ్ ప్రతినిధులు కాళ్ళ సన్నీ, ఎం.సూర్య శ్రీనివాస్, భీమిలి ప్రెస్ క్లబ్ కోశాధికారి ఎ కిషోర్, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్ వర్క్ ప్రతినిధులు కె రామకృష్ణ, మహమ్మద్ ఇషాక్, వృక్ష ఫౌండేషన్ అధ్యక్షులు కాకర సురేష్ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని

వైసిపి శ్రేణులకు వైవి.సుబ్బారెడ్డి పిలుపు

ప్రజాశక్తి- చోడవరం

రానున్న ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త, గృహసారథులు, కన్వీనర్లు పనిచేయాలని ఆ పార్టీ ఉమ్మడి విశాఖ, అనకాపల్లి జిల్లాల కో-ఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం చోడవరం నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం శివాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష టిడిపి తమ సొంత మీడియాతో ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తుందన్నారు. 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మరల వైసిపి అధికారంలోకి రావడానికి అందరూ కృషి చేయాలన్నారు. చోడవరంలో ఉన్న మూడు దేవాలయాలతో పాటు వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. చోడవరం సుగర్ ఫ్యాక్టరీని అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. అనంతరం గెస్ట్ హౌస్‌లో కార్యకర్తల మనోభావాలను తెలుసుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. నిర్మొహమాటంగా పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలను సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. చోడవరం నియోజకవర్గంలో మెయిన్ రోడ్డు పనులు నత్త నడిపిన సాగుతున్నాయని సుబ్బారెడ్డి దృష్టికి పలువురు కార్యకర్తలు నాయకులు తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఆయన కాంట్రాక్టర్‌ను పిలిపించి పనులు వేగవంతం చేస్తామని లేకుంటే కాంట్రాక్టు రద్దు చేసి మరొకటి అప్పగించి మూడు నెలల్లో రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ కార్యకర్తలు ప్రభుత్వానికి అండగా ఉండి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర, వైసిపి నియోజకవర్గం పరిశీలకులు కోలా గురువులు, ఎంపీపీలు గాడి కాసు, కే శ్రీనివాసరావు, నాగేశ్వరి దేవి, రాజు, జడ్పిటిసిలు దొండ రాంబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేతలు కష్టించి పని చేయాలి

నర్సీపట్నం టౌన్ : స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైవి సుబ్బారెడ్డి హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మన ప్రభుత్వం రాకముందు ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దగ్గరుండి చూశారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పాదయాత్రలో ఇచ్చిన హామీలను 99.5శాతం పూర్తి చేశారని, అన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని తెలిపారు. దేశంలో మరెక్కడా ఏ రాష్ట్రంలోని జరగని అభివృద్ధి మన రాష్ట్రంలోనే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లి సుభద్ర, నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి, నర్సీపట్నం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మకవరపాలెం ఎంపీపీ సత్యనారాయణ, గొలుగొండ ఎంపీపీ మణికుమారి, జడ్పిటిసి సుల వెంకట గిరిబాబు, నాతవరం ఎంపీపీ సాగిన లక్ష్మిమూర్తి, పెట్ల సత్యవేణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నేత వైవి.సుబ్బారెడ్డిత

సుబ్బారెడ్డి దృష్టికి సర్పంచుల సమస్యలు

రావికమతం : గ్రామపంచాయతీ సర్పంచులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను టిటిడి చైర్మన్, ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి దృష్టికి రావికమతం మండలం కవగుంట గ్రామ సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు తీసుకెళ్లారు. చోడవరంలో బుధవారం జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా కవగుంట సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీలలో నిధులు లేక సర్పంచులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు కూడా రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దీంతో సర్పంచులు పంచాయతీల అభివృద్ధిని చేసుకోలేక పోతున్నామన్నారు.

రక్షిత మంచి నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

పరిశ్రమల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : పరిశ్రమల కేటాయించిన నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు చెప్పారు. మండలంలోని జంగులూరు, మోసయ్యపేట గ్రామాలలో బుధవారం పరిశ్రమలు నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకు, మరుగుదొడ్లు, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏషయన్ పెయింట్స్, మైథాన్ ఎల్లాయిస్ కంపెనీలు కేటాయించిన నిధులు ఈ ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఏషియన్ పెయింట్స్ రూ.30 లక్షలతో జంగులూరులో వాటర్ ట్యాంకు, మైథాన్ పరిశ్రమ రూ.3 లక్షలతో మినీ వాటర్ ప్లాంట్, మోసాయిపేట పంచాయతీ పరిధిలో రూ.10 లక్షలతో ఏషియన్ పెయింట్స్ మరుగుదొడ్లు నిర్మించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పరిశ్రమల ప్రతినిధులను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ యు సుకుమార వర్మ, గ్రామ సర్పంచులు కే సత్యరావు, పంచదారల పైడిరాజు, పార్టీ సీనియర్ నాయకుడు కోన బుజ్జి, కే విమలా నాయుడు, రాజాన పైడి భాస్కరరావు పాల్గొన్నారు.

'లోకేష్ పాదయాత్రకు ఇన్ని అడ్డంకులా?'

ప్రజాశక్తి- అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు, ఆంక్షలు విధించడం దుర్మార్గమని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జగన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు లేని ఆంక్షలు నేడు ఏ విధంగా విధిస్తారని ప్రశ్నించారు. నేడు లోకేష్ చేపట్టిన 400 రోజుల నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్రకు మొదటి మూడు రోజులకే అనుమతి ఇచ్చి పాదయాత్రపై అనిచ్చితి కల్పించేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. శాంతిభద్రతల మిషతో ఎప్పుడైనా అనుమతి రద్దు చేసే అవకాశం ఉందన్నారు. డీఎస్పీ అనుమతితోనే జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై పెట్టుకోవాలని నిబంధన పెట్టడం ముమ్మాటికి జగన్ రెడ్డి సైకో ప్రవర్తనను తెలియజేస్తుందన్నారు. జగన్ రెడ్డి పోలీస్ శాఖ ఎన్ని అడ్డంకులు సష్టించినా పాదయాత్ర చేసి తీరుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుప్పిలి జగన్మోహన్, సిరసపల్లి ఆదిబాబు పాల్గొన్నారు.

87వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన

ఆందోళన చేస్తున్న నేవీ నిర్వాసితులు

ప్రజాశక్తి-రాంబిల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వాడనర్సాపురం ఎన్ఎఒబి ప్రధాన గేట్ వద్ద నేవీ నిర్వాసితులు చేపట్టిన ఆందోళన బుధవారం నాటికి 87 రోజుకు చేరింది. ఈ సందర్భంగా నిర్వాసిత నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. శారద, వరాహ నదులలో వేటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వివి రమణమూర్తి రాజు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి రూ.14,300 ఇప్పిస్తానని అదే విషయాన్ని కలెక్టర్ గారు మాట్లాడతానని చెప్పటం జరిగిందని, కాని ఇప్పటివరకు ఏమి జరగలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది గ్రామాల నిర్వాసితులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ

స్టీల్‌ప్లాంట్ జోలికొస్తే తాటతీస్తాం

ప్రజాశక్తి-అనకాపల్లి : విశాఖ స్టీల్ ప్లాంట్ జోలికి వస్తే తాట తీస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ హెచ్చరించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో అనకాపల్లిలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32 మంది ప్రాణత్యాగాలతో ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కార్పొరేట్ కంపెనీలైన పోస్కో, అదానీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకపోగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడం దుర్మార్గమన్నారు. ఉద్యమ రణభేరి మ్రోగించేందుకు ఈనెల 30న విశాఖలో జరిగే మహా గర్జనకు కార్మికులు ప్రజా సంఘాలు మేధావులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు రాజాన దొరబాబు, మాకిరెడ్డి రాము నాయుడు, కార్యవర్గ సభ్యులు గురు బాబు, సన్యాసిరావు, అప్పలరాజు, మల్ల మాధవరావు, వైన్ భద్రం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పర్యాటక దినోత్సవాన్ని బొజ్జన్న కొండ వద్ద ప్రభుత్వం నిర్వహించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రతి ఏటా జనవరి 25న నిర్వహించే జాతీయ పర్యాటక దినోత్సవాన్ని బుదత్తుని వారసత్వ సంపద, ప్రముఖ బౌద్ధ ఆరంభ క్షేత్రం బొజ్జన్న కొండ వద్ద ప్రభుత్వం నిర్వహించాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్ల నాగభూషణం కోరారు. ఏ మేరకు సంస్థ సభ్యులతో కలిసి కరపత్రాలను పట్టణంలో పలుచోట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో విశిష్టత, భారతీయ సంస్కృతి, చారిత్రక ప్రాధాన్యత కలిగిన బొజ్జన్న కొండను బౌద్ధ పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర పర్యాటక శాఖలు చొరవ తీసుకొని ప్రతి ఏటా పర్యటక దినోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సత్యనారాయణ, అల్లాడ శ్రీనివాసరావు, విన్నకోట నీలేష్ గుప్తా, ఆర్ మల్లేశ్వరరావు, ఎస్ మానిలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో లక్ష్మీనారాయణ సూర్యకళ ట్రస్టు

27న కేన్సర్‌పై వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి

కొణతాల లక్ష్మీనారాయణ, సూర్య కళ ట్రస్టు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కొణతాల నగేష్ తెలిపారు. గవరపాలెం ట్రస్టు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు కొణతాల లక్ష్మీనారాయణ, సూర్యకళ పేరు మీద ఏర్పాటు చేసిన ట్రస్టు ఆధ్వర్యాన తమ సోదరుడు జగదీష్‌తో కలిసి గత నాలుగేళ్లగా గవరపాలెం శ్రీగౌరీ పరమేశ్వరుల తీర్థ మహోత్సవం సందర్భంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఏటా లాగే గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ముందు రోజు వైద్య శిబిరం నిర్వహించి రెండు వేల మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ సంవత్సరం గవరపాలెం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో ఈనెల 27న ఓమ్ని ఆర్కే ఆస్పత్రి ప్రోత్సాహంతో మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య సిబ్బందిచే క్యాన్సర్ విభాగంలో నోరు గొంతు ఊపిరితిత్తులు, గర్భాశయ, వక్షోజాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. అడ్వాన్స్డ్ థర్మోగ్రఫీ యంత్రంతో వక్షోజాల క్యాన్సర్ నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాథమిక పరీక్షలు, గుండె, ఊపిరితిత్తులు, గర్భాశయ పరీక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం వ్యాధి నిరోధక మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సీయోను క్యాన్సర్ యూనిట్ యాంకాలజిస్టు ఈ శిబిరంలో పాల్గొంటున్నారన్నారు. ఆరోగ్యశ్రీలు చికిత్సలు పొందుతున్న వారు కూడా ఈ శిబిరానికి హాజరు కావచ్చని చెప్పారు. గర్భాశయ క్యాన్సర్ ఉన్నవారు తమ పేర్లు నమోదు చేసుకుంటే ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా తమ వైద్య శిబిరాలకు కొణతాల జగన్నాథరావు నాయుడు, కొణతాల శ్రీనివాసరావు, కొడతాల సంతోష్ అప్పారావు పూర్తి సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో కొణతాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రస్టు చైర్మన్ డాక్టర్ నగేష్

విద్యుత్తు ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోవాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

రైతాంగానికి ఇచ్చే విద్యుత్తును ప్రైవేటీకరణ చేసే ప్రతిపాదను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణమే విరమించాలని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కార్మిక కర్షక నిలయంలో బుధవారం రెండో దశ రైతు ఉద్యమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన మూడు రైతాంగ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమంతో కేంద్రం దిగివచ్చి రైతులకు ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదన్నారు. దీంతో రెండో దశ పోరాటానికి రైతాంగం సిద్ధమవుతుందన్నారు. ఇందులో భాగంగా ఏఐకేసిసి పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈనెల 26న ట్రాక్టర్ ర్యాలీకి పిలుపునివ్వడం జరిగిందని, దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించి చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీ తుంగలో తొక్కి రైతులకు నమ్మకద్రోహం చేసిందని పేర్కొన్నారు. రైతు ఉద్యమానికి నాడు కార్మిక వర్గం సంఘీభావం తెలపడంతో ప్రధాని మోడీకి దిగిరాక తప్పలేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోరిబిల్లి శంకర్రావు, చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు గంట శ్రీరామ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్ రావు పాల్గొన్నారు.

రెండో దశ రైతు ఉద్యమం కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేదిలేదు

ప్రజాశక్తి- కశింకోట : టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హెచ్చరించారు. కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఇస్తామన్నారు. మండలంలోని గొబ్బూరు గ్రామంలో బుధవారం జరిగిన కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో ఆయన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కాఫీ తాగారు. కార్యకర్తలకూ భరోసా కల్పించేందుకు ప్రతీ గ్రామంలో పార్టీ శ్రేణులను కలుస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి, పెంటకోట రాము, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, నైనంశెట్టి రమణారావు, మళ్ళ సూర్యారావు, మళ్ళ బాబు, పప్పల అప్పారావు, గోర్లి వెంకట రమణ, మొల్లేటి లక్ష్మీ నారాయణ, బుద్ధ శేసు, మళ్ళ గణేష్, కలగా సోమేశ్వర రావు, అక్కు నాయుడు, సిద్దిరెడ్డి సూర్యనారాయణ, ఉల్లింగల రమేష్, ఆనాల తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

శారద బ్రిడ్జిపై పేరుకుపోయిన ఇసుకను తొలగించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

స్థానిక శారద బ్రిడ్జిపై పేరుకుపోయిన ఇసుక వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే దీనిని తొలగించాలని నేషనల్ ఫారం ఫర్ సోషల్ జస్టిస్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సూదికొండ మాణిక్యాలరావు డిమాండ్ చేశారు. ఇసుక కారణంగా వాహనాలు వెళ్లే సమయంలో పాదచారులు, ద్విచక్ర వాహనాల దారుల కళ్ళల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి ఇసుక వ్యర్థాలను తొలగించాలని కోరారు.

గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని జి ధర్మవరం, లంక ధర్మవరం, మెట్ట ధర్మవరం గ్రామాల్లో ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాల వివరాలను చదివి ప్రజలకు వినిపించారు. లంక ధర్మవరంలో రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు రాంబాబు, గ్రామ సర్పంచ్ జి అశ్విని నూకరాజు, వైసిపి మండల అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు, పార్టీ నాయకులు కోన బుజ్జి, చేకూరి శ్రీనివాసరాజు, కె విమలా నాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి : రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని గరిసింగి గ్రామ సచివాలయం పరిధీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన పాత వాలాబు, మధ్య వాలాబు, కోడాపల్లి, రామన్నపాలెం, ఇప్పగరువు, పూలగరువు, బుచ్చమ్మ పాలెం గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులకు మౌళిక సదుపాయాలు మరింత మెరుగ్గా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, గర్సింగు సర్పంచ్ గూడేపు రాము పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి

ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు

రైతులతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గురువారం తలపెట్టిన ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు పిలుపునిచ్చారు. రైతు ట్రాక్టర్ ర్యాలీల విజయవంతానికి అచ్చుతాపురం మునగపాక మండలాల పరిధిలో ఎర్రవరం, ఉప్పవరం, మల్లవరం, ఎం జగన్నాథపురం, సూచికొండ గ్రామాలలో రైతు సంఘం నాయకులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ అన్ని పంటలకు మద్దతు ధరలు చట్టం చేయాలని, సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. రైతులు, కౌలు రైతుల రుణాల మొత్తం రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించాలని, మోటార్లకు బిగించిన మీటర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ ప్రతినిధులు కాండ్రేగుల రామ సదాశివరావు, రంగారావు, సిఐటియు నాయకులు ఎస్ బ్రహ్మాజీ, కె రమణబాబు, దేశం శెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు

మూలపేటలో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

ప్రజాశక్తి -మునగపాక రూరల్

మండలంలోని మూలపేట గ్రామంలో బుధవారం ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బీపీ, షుగర్, థైరాయిడ్ వ్యాధిగ్రస్తులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం మారుమూల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో గ్రామాభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-సబ్బవరం

వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి కనబడడం లేదని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలోని బంగారమ్మ పాలెం పంచాయితీలో మంగళవారం రాత్రి నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివద్ధి ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గండి రవి కుమార్, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గండి ముత్యాల నాయుడు, గండి దేముడు, రొంగలి దేముడు, రేసుపూడి రమణ, దొడ్డి సూర్యప్రకాష్, సర్పంచ్ దాడి లావణ్య కన్నం నాయుడు, దొడ్డి రాజ్ కోటి, దాడి అప్పారావు, మాలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

జిల్లా ఎస్పి గౌతమిశాలి

ప్రజాశక్తి- సబ్బవరం

బాలికలు ఏ విషయం బాలుర కంటే తక్కువ కాదని, అనేక మంది ఉన్నత స్థితిలో ఉన్న స్త్రీలను స్పూర్తిగా తీసుకుని ఆకాశమే హద్దుగా ఎదగాలని జిల్లా ఎస్పి గౌతమి శాలి సూచించారు. స్థానిక దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ చైల్డ్ అండ్ లా ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పి మాట్లాడుతూ నేటి పరిస్థితులలో బాలికలు, స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఎపి ప్రభుత్వం బాలికలు, స్త్రీల సంరక్షణ కోసం దిశా యాప్‌ను ప్రవేశ పెట్టారని, దీనిని అందరూ డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని సూచించారు. బాలికలు, స్త్రీలు ఏ పరిస్థిలోనైనా అభద్రతగా అనిపించినపుడు యాప్‌ను నొక్కినట్లైతే అతి తక్కువ సమయంలో పోలీస్ సహాయం పొందగలరని తెలిపారు. విద్యార్థులు అడిగిన అనేక మైన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ బాలిక సంరక్షణ మనందరి బాధ్యత అని తెలిపారు. నేడు అన్ని రంగాలలో బాలికలు ఎంతో ముందంజలో ఉన్నారన్నారు. నేటి బాలికలే రేపటి స్త్రీలు అని, బాలికలు, స్త్రీల హక్కులను కాపాడుతూ వారిని గౌరవించినపుడే భవిష్యత్తు సమాజం అభివృద్ధి పథంలో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య మధుసూదనరావు, సెంటర్ ఫర్ చైల్డ్ అండ్ లా ఇన్‌చార్జి ఆచార్య విజయలక్ష్మి , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పి గౌతమిశాలి

క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణకు రాక్స్ ఫార్మా విరాళం

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ జెఎన్ ఫార్మాసిటీలో ఉన్న రాక్స్ ఫార్మా కంపెనీ క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణకు రూ.2.10 లక్షలు విరాళాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన చెక్కును కంపెనీ హెడ్ జిఎస్ఎన్ రెడ్డి, హెచ్ఆర్ జిఎం నాగరాజు బుధవారం జిల్లా కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ పుర్నెంద్ర బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణేంద్ర బాబు మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రాణాంతకమైన క్షయ కుష్టు వ్యాధి నియంత్రణకు రాక్స్ ఫార్మా చేస్తున్న కృషిని కొనియాడారు.

విరాళం అందజేస్తున్న రాక్స్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు

మృతుని కుటుంబానికి బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి- సబ్బవరం

మండలంలోని మొగలిపురం గ్రామంలో మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమా చెక్కును పంపిణీ చేసినట్లు సచివాలయ కన్వీనర్ యడ్ల నాయుడు తెలిపారు. గ్రామానికి చెందిన రాయవరపు బంగారు నాయుడు ఇటీవల మరణించగా వెంటనే ఆ కుటుంబానికి రూ.10వేలు బీమా చెల్లించామన్నారు. మిగతా రూ.90 వేలు నెఫ్ట్ ద్వారా మృతుని భార్య రాయవరపు భవాని బ్యాంక్ ఖాతాలో జమ కావడంతో చెక్కును ఆమెకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడి బాబు, గండి మహాలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దేరు ఎడమ కాలువ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-మాడుగుల:గిరిజన గ్రామాలకు సాగు నీరు అందించే పెద్దేరు ఎడమ కాలువ పనులు తక్షణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి వెంకన్న, గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భవాని డిమాండ్ చేశారు. బుధవారం ఎడమ కాలువ గ్రామాల్లో పర్యటించిన వారు మాట్లాడుతూ, జలాశయంకు కూత వేటు దూరంలో ఉన్న కామకోటం, ఎల్.గవరవరం, ఒంద్రు వీధి, కృష్ణా పురం, గదభ వీధి, కొండల పాడూ తదితర గ్రామాలకు చెందిన 1500 ఎకరాలు ఎడమ కాలువ ద్వారా సాగు అవుతాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు అయినా పనులు పూర్తి కాలేదన్నారు ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఎన్నికల ప్రచార సమయంలో ఎడమ కాలువ నిర్మాణం కోసం హామీ ఇచ్చారని, ఇప్పటి అమలు చేయలేదని తెలిపారు. ఈ సమస్య పై గిరిజనులు పలు దఫాలుగా ఆందోళనకు దిగడంతో విశ్రాంత చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ సర్వే జరిపి గత ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో నిధులు మంజూరైనా పనులు పూర్తి కాలేదని చెప్పారు. ఇప్పటికైనా కాలువ నిర్మాణం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

నేటి నుంచి నియోజకవర్గాల్లో పర్యటన

ప్రజాశక్తి-రోలుగుంట:ఈ నెల 26 నుంచి అనకాపల్లి జిల్లాలో అన్ని నియోజకవర్గంలోను పర్యటించనున్నట్లు రాష్ట్ర ఒబిసి సెల్ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆర్ఆర్.నాయుడు అన్నారు. బుధవారం రోలుగుంట మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాహుల్‌గాంధీని జోడో పాదయాత్రలో కలవడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో ఈ రాష్ట్రానికి నూతన ఒరవడి తీసుకు రానున్నట్లు కార్యకర్తలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ రూ.4వేలు చేస్తామన్నారు. గ్యాస్ రూ.500లకే అందజేస్తామన్నారు. అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా కల్పిస్తారన్నారు. పోలవరంనకు నిధులు మంజూరు చేస్తామని, స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తామన్నారు.

ఘనంగా ఓటర్ల దినోత్సవం

పలు చోట్ల ర్యాలీలు, సీనియర్ సిటిజనులకు సన్మానం

అనకాపల్లిలో ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్

అనకాపల్లి, విశాఖ జిల్లాలో ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ర్యాలీలు నిర్వహించి సీనియర్ సిటిజన్లకు సన్మానం చేశారు.

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆర్‌డిఒ జయరాం ఆధ్వర్యంలో పలు కళాశాలల విద్యార్థులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి అబీద్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువత ఆలోచించి సరైన నాయకుడ్ని ఓటు ద్వారా ఎన్నుకుంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారవుతారని తెలిపారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ నమ్మి గణేష్, టౌన్ ఎస్సై ధనుంజయనాయుడు, ఎలక్షన్ డీటీ సుధారాణి పాల్గొన్నారు.

స్థానిక ఎండిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ జయమాధవి ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం నిర్వహించారు.

నక్కపల్లి:ఓటుహక్కును సద్వినియోగం చేసు కోవాలని తహశీల్దార్ డి.సుబ్రహ్మణ్యశాస్త్రి సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు. సీనియర్ సిటిజన్లు సత్కరించారు. ప్రజాస్వామ్యం లో ఓటుహక్కు వినియోగం అంశంపై వ్యాసరచన ,వక్తృత్వం పోటీలలో గెలుపొందిన విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రములు, బహుమతులు అందజేశారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, ఎంఈఓ డివిడి ప్రసాద్, హెచ్. ఎమ్ రాణీలలిత, ఎలక్షన్ డిటి తాతాచారి, ఆర్ఐ శ్రీపాద సత్య భాస్కర ప్రసాద్, ఉపాధ్యాయులు ఎన్.అప్పారావు, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సత్యవతి, కుందూరు రాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శైలజ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ అప్పారావు పాల్గొన్నారు.

కోటవురట్ల: తహశీల్దార్ జానకమ్మ సీనియర్ సిటిజన్స్‌ని సన్మానం చేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యాన ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాకవరపాలెం:ఓటు వజ్రాయుధమని ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. జూనియర్ కాలేజ్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బస్‌స్టాండ్, వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ సుందర్రావు, డీటి శంకర్రావు, సర్వే డీటీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గొలుగొండ:రావణాపల్లి పాఠశాలలో ఓటర్ల దినోత్సవ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఏపిసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం పద్మజ గ్రామ అనుబంధ కమిటీ అధ్యక్షులు కొల్లు గంగునాయుడు పాల్గొన్నారు.

పాతమల్లంపేట గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారి సిహెచ్.రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. సీనియర్ సిటిజన్‌కు సన్మానించారు.

ఏఎల్‌పురం సచివాలయం, జెడ్పీ హైస్కూల్ వద్ద సీనియర్ ఓటర్లను సన్మానించారు. సచివాయల కార్యదర్శి రాజేష్, వీఆర్వో శ్రీధర్, హెచ్‌ఎం భారతి తదితరులు పాల్గొన్నారు.

రావికమతం:మండల కేంద్రంలో ఎంపీడీవో వెంకన్నబాబు, తహశీల్దారు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. తట్టబంద నాలుగు రోడ్ల జంక్షన్లో మానవహారం ఏర్పడ్డారు. ఈవోపిఆర్‌డి రమణయ్య పాల్గొన్నారు.

కొత్తకోట:తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వరరావు ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్‌ను ఘనంగా సన్మానించారు. మండలం కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ఐ చినబ్బాయి, సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి:రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రింగ్ రోడ్డులో ఓటర్ల అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు సాగింది. అక్కడ మానవహారంగా ఏర్పడి ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జెసి కల్పనా కుమారి, డిఆర్ఓ వెంకటరమణ, ఆర్డీవో చిన్నికృష్ణ, డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి, తహశీల్దారు గంగాధర్, ఎంఈఓ దివాకర్, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అనకాపల్లి గుండాలు వీధి సచివాలయంలో జరిగిన అవగాహన సదస్సులో దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఎస్ సూర్యప్రకాష్ పాల్గొని మాట్లాడారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయబాబు ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతి చేయించారు. ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం హరిబాబు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో...

మునగపాక రూరల్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో రవికుమార్, ఎమ్మార్వో బాబ్జి ఆధ్వర్యంలోను, వాడ్రాపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞలు చేశారు. ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పరవాడ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఎంపిడిఒ హేమ సుందరరావు, తహసీల్దార్ ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, ఇఒపిఆర్‌డి పద్మజ పలువురు నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల జంక్షన్ వరకు విద్యార్థులచే అవగాహన ర్యాలీని నిర్వహించి, అక్కడ మానవహారం చేశారు. అనంతరం తహశీల్దారు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేష్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ సూరి, ఎన్నికల అధికారి త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ జంక్షన్ వరకు పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. తహశీల్దార్ బి.సత్యనారాయణ ఓటు ప్రాధాన్యతపై మాట్లాడారు. అనంతరం మండలంలోని ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసిన ఉత్తమ బిఎల్ఒలు ఎన్ గంగాధరరావు, వైవి రాజేశ్వరరావు, పి సూర్య చంద్రశేఖర్, వై కల్యాణి, బి శ్రీనివాసరావు, ఎం శివరామకృష్ణ, బి సంతోష్‌లకు అవార్డులను అందజేశారు.

దేవరాపల్లి : మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ సిహెచ్ రవీంద్రబాబు, హెచ్‌ఎం ఎం.నాగమణి మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కొంటాను రాంబాబు మాస్టారు ఆర్థిక సాయంతో అందజేశారు.

భీమునిపట్నం : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రభుత్వ డైట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక గంట స్తంభం నుంచి ప్రభుత్వాసుపత్రి మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ, అక్కడ మానవహారం నిర్వహించారు. అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఓటుహక్కు ప్రాధాన్యతపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు తెహశీల్దార్ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ ఎస్ భాస్కరరెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కోరాడ వేణుగోపాల్, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎంపిడిఒ పి వెంకటరమణ, డిటి శ్రీనుబాబు, ఎన్నికల డిటి కె శ్రీనివాసరావు, సిఐ కె లక్ష్మణమూర్తి, ఎస్ఐ భరత్ కుమార్‌రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఉమారాణి, ఎన్ఎస్ఎస్ పిఒలు పి వేణుగోపాల్, కె ప్రసాదరావు పాల్గొన్నారు .

సీతమ్మధార : ఓటర్ల దినోత్సవ సందర్భంగా సీతమ్మధార రైతుబజారులో సిబ్బంది, రైతులు, కొనుగోలుదారులతో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రైతు బజార్ అసిస్టెంట్ సతీష్ పాల్గొన్నారు.

ఆనందపురం : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లోకవరపు రామారావు, సిఐ రామచంద్రరావు పాల్గొని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అర్హులైన వారంతా ఓటరుగానమోదై, ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిటి రాజేష్, ఎంఆర్ఐలు మణికంఠ, సాయి, మండల సర్వేయర్ బాలకృష్ణ, ఆపరేటర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి :స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ప్రాధాన్యత, దాని సద్వినియోగంపై విద్యార్థులకు ప్రిన్సిపల్ అవగాహన కల్పించారు. కళాశాల సెక్రటరీ టి.తియోపిల్లస్, ఎఒ రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ బాల్బన్ ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతం బాబు పాల్గొన్నారు.

ములగాడ: ఆదర్శ నాయకులను ఎన్నుకున్నప్పుడే అభివద్ధి సాధ్యపడుతుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి, రాజనీతి శాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు ఇపిఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్. కష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. సదస్సులో రాజనీతిశాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు వై.అనసూయా దేవి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ బి.పద్మ లక్ష్మి మాట్లాడారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

సింహాచలం: సింహాచల దేవస్థానం పరిపాలన కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఉద్యోగులతో ఎఇఒ వై.శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గంట్ల శ్రీనుబాబు, ఇఇ శ్రీనివాసరాజు ఎఇఒలు, సూపరెంటిండెట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భీమిలిలో బహుమతులు ఇస్తున్న ఆర్‌డిఒ భాస్కరరెడ్డి

తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఆచార్యులు

పిల్లలను పాఠశాలకు పంపించండి

ప్రజాశక్తి- నక్కపల్లి:పాఠశాలకు క్రమం తప్పకుండా పిల్లలు పంపించాలని నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు అన్నారు. మండలంలోని ఉపమాక పంచాయతీ సారిపల్లివానిపాలెం లో బుధవారం స్కూలుకు రాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. పిల్లలను ప్రతిరోజు స్కూలుకు ఎందుకు పంపించ లేదని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు హాజరు, ప్రగతి వివరించారు. పిల్లలు ప్రతిరోజు స్కూలుకు రాకపోతే చదువులో వెనకబడతారని సూచించారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలను స్కూలుకు పంపించాలన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల పందేలు

పరుగు పెడుతున్న ఎడ్లు

ప్రజాశక్తి - చీడికాడ: మండలం వరాహపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి చిన్నమ్మలు ఆధ్వర్యంలో సీతారాముల తీర్థ మహోత్సవం సందర్భంగా గ్రామంలో జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందాలు నిర్వహించారు. ఈ పందాలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దలు, యువకులు తరలి వచ్చారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు, వైస్ ఎంపీపీ ధరిమిశెట్టి స్వాతి, కొండబాబు, ప్రేమ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు మద్దతు

ప్రజాశక్తి - చీడికాడ:టిడిపి యువ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు మద్దతు పలికేందుకు వెళుతున్నామని పైలా ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు విలేకరులతో మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి, యవనేత నారా లోకేష్ చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభించనున్న యువగళం పాదయాత్రకు మద్దతు పలకడానికి తమతో పాటు పార్టీ మాడుగుల నియోజకవర్గం సీనియర్ నాయకులు, యువకులు సుమారు వందమంది శ్రేణులు తరలి వెళుతున్నట్లు తెలిపారు. కుప్పంనకు బయలుదేరి వెళ్లిన వారిలో నియోజకవర్గంలోని మాడుగుల, దేవరాపల్లి, చీడికాడ కె.కోటపాడు మండలాలకు చెందిన తెలుగు యువత, టీడీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పైలా యువసేన అభిమానులు తదితరులు ఉన్నారు.

తరలి వెళుతున్న పైలా, నాయకులు

ధాన్యం కొనుగోలు ఏదీ: టిడిపి

ప్రజాశక్తి -కోటవురట్ల:ఖరీఫ్ సీజన్లో పండిన ధాన్యం నేటికీ సక్రమంగా కొనుగోలు చేపట్టక పోవడంపై టీడీపీ మండల అధ్యక్షులు జానకి శ్రీను, కోటవురట్ల ఎంపీటీసీ సభ్యులు పి.సూర్యారావులు తహసిల్దార్ జానకమ్మను ప్రశ్నించారు. పంట చేతికి అంది రెండు నెలలు కావస్తున్నా ధాన్యం కొనుగోలు సక్రమంగా చేపట్ట లేదని, మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా అధికారులు ఎవరు పట్టించుకోలేదని ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కొడవటిపూడి ఎంపిటిసి సూర్యప్రకాష్, తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేతలు

పారదర్శకంగా సర్వే

ప్రజాశక్తి -కోటవురట్ల: గ్రామ రెవెన్యూ అధికారులు రీ సర్వే పట్ల అప్రమత్తంగా ఉండాలని తహసిల్దారు జానకమ్మ సూచించారు. బుధవారం ఆమె గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులను గ్రామస్తులను సర్వేలో భాగస్వామ్యం చేయాలన్నారు. సమాచారం ముందస్తుగా రైతులకు అందజేయాలని సూచించారు. సర్వే నిర్వహించడంలో ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా సర్వే పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, ఆర్ఐ రవి పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి కోటవురట్ల: మండలంలో జల్లూరు గ్రామంలో స్థానిక ఎంపీటీసీ, వైస్ ఎంపిపి చెక్కా సుజాత బుధవారం రూ.39 లక్షలతో చేపట్టే జల జీవన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జల జీవన్ మిషన్ పనులతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రతి ఇంటికి తాగునీరు అందించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కాశీనాయుడు, సుఖపూరు మాజీ సర్పంచ్ భాస్కర్ రావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న వైస్ ఎంపిపి సుజాత

నేటి నుంచి గౌరీ పరమేశ్వరుల జాతర

ప్రజాశక్తి-మాకవరపాలెం: మండలంలోని లచ్చన్నపాలెం గ్రామంలో ఈనెల 26న గౌరీపరమేశ్వర జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ రెండు రోజుల పాటు గ్రామంలో తీరం భజనలు, డాన్సులు నిర్వహిస్తున్నటు వారు పెర్కొన్నారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి- మాకవరపాలెం: మండలంలో బూరుగుపాలెం గ్రామంలో వచ్చే నెల 5వ తేదీన జరిగే పరదే కమ్మ అమ్మవారి పండగ సందర్భంగా జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌ను ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహిస్తున్నటు గర్వంచ్ బ్యలరెడ్డి వెంకటర రమణ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గెలుపొందిన వారికి మొదటి బహుమతి. రూ.20వేలు. రెండవ బహుమతి రూ. 10 వేలు, మూడవ. బహుమతి రూ.2వేలు అందజేస్తున్నట్లు తెలిపారు.

ఉత్సాహంగా ఫేర్‌వెల్

ప్రజాశక్తి-యస్.రాయవరం: ఎస్.రాయవరం గ్రామంలోని వినయ్ విద్య సంస్థలో అంగరంగ వైభవంగా బుధవారం ఇంటర్మీడియట్ 2021-2023 సంవత్సర విద్యార్థులు ఫేర్‌వెల్‌ను నిర్వహించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలని కరస్పాండెంట్ వాసు తెలిపారు. విద్యార్థులు వివిధ రకాల ఆటపాటలతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉల్లాసంగా గడిపారు.

ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్ :మున్సిపాలిటీలో పలు వ్యాపార దుకాణాలు, రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఫ్లెక్సీలను మునిసిపాలిటీ సిబ్బంది తొలగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగంపై నిర్ణయం తీసుకున్న తెలిసిందే. ఈ నేపథ్యంలోనే స్థానిక వీధులు, వ్యాపార సంస్థల వద్దప్లాస్టిక్ ఫ్లెక్సీలను తొలగించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ బరువు ఉన్న ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు మునిసిపాలిటీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలకు చర్యలు

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని గ్రామ పంచాయతీలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా చేసేందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపిడిఒ కె.ప్రభాకరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 26 నుంచి నుంచి గ్రామ పంచాయతీలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంను అమలు చేస్తునట్లు తెలిపారు.

భూ ఆక్రమణల ఫిర్యాదులపై సర్వే

ప్రజాశక్తి - కొత్తకోట:మండలంలో రియల్ ఎస్టేట్ సంస్థ భూ ఆక్రమణల ఫిర్యాదులపై ఆయా ప్రాంతాల్లో సమగ్ర సర్వే నిర్వహిస్తామని రావికమతం తహసిల్దార్ మహేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం మండల కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో తట్టబంద శివారు పొర్లుపాలెం సమీపంలో రియల్ ఎస్టేట్ సంస్థ పై పలు ఆరోపణలు వచ్చిన సందర్భంగా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని సీలింగ్ భూములతో పాటు కొండ గెడ్డలు, చెక్ డామ్ లు, స్మశాన వాటిక ఆక్రమణలపై అవసరం మేరకు జిల్లా సర్వేయర్‌తో నిగ్గు తేలుస్తామన్నారు. బాదనపాడు వెంచర్లో బాధిత కుటుంబానికి చెందిన భూములను సర్వే నిర్వహించి వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థలు వారికి ఉన్నటువంటి ఎన్‌ఓసీ ప్రకారం భూములను అభివృద్ధి చేయడం మినహా ప్రభుత్వ భూములు స్వాధీనం, ఆక్రమణకు పాల్పడటం చట్టరీత్యా నేరమన్నారు. దీనిపై సమగ్ర నిఘా ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడుతామని తహసిల్దార్ మహేశ్వరరావు వివరించారు.

శ్మశానవాటిక వద్ద బోరు ఏర్పాటు

ప్రజాశక్తి -కోటవురట్ల : నీలిగుంట గ్రామ పంచాయతీ శ్మశాన వాటిక వర్గ బోరు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి వరహాల బాబు మాట్లాడుతూ, గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో బోరు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలగా శ్మశాన వాటిక వద్ద నీటి సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఏర్పాటు చేస్తున్న బోరు

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ రమణ

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -రావికమతం:మండలంలో తట్టబంద గ్రామ పంచాయతీలో తొమ్మిది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ గోకివాడ రమణ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. తట్టబంద గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో కలిమి అప్పలనాయుడు ఇంటి దగ్గర నుండి తట్టబంధ, తోటకూర పాలెం వెళ్లే రోడ్ వరుకు సుమారు 200 మీటర్ల మేర సీసీ రోడ్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు. గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

తపాలా పథకాలపై అవగాహన

ప్రజాశక్తి -రావికమతం: ఈనెల 28న ఒకే రోజు కోటి పోస్టల్ ఖాతాలు తెరవాలని, దీనికి ముందస్తు సన్నాహాలు చేస్తున్నామని అనకాపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ జనపాల ప్రసాద్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ వద్ద నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని పోస్టల్ సిబ్బందితో తపాలా పథకాలపై అవగాహన సదస్సును బుధవారం ఏర్పాటు చేశారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించిన లక్ష్యాలు మార్గ నిర్దేశం చేశారు. . ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సౌత్ పోస్టర్ ఇన్స్పెక్టర్ కిల్లాడ శ్రీనివాసరావు, రావికమతం సబ్ పోస్ట్ మాస్టర్, కే సతీష్ పలువురు పాల్గొన్నారు.